www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
15.08.2024
సంపుటి:2 సంచిక:300

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

విశాల భారతి పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మెనేజింగ్ డైరెక్టర్: రజిని పగిళ్ళ



## భట్టికి విజ్ఞత ఉందా?

- రేవంత్ రెడ్డి భాష మాట్లాడతారా?
- ఆయన మీద ఉన్న గౌరవం కూడా పోతది
- ఇలా మాట్లాడితే ఎప్పటికీ సీఎం కాలేరు
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్నారంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి భాష మాట్లాడితే ముఖ్యమంత్రి కాలేరు.. ఉన్న గౌరవం పోతదని భట్టికి జగదీశ్ రెడ్డి చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకుల హాస్టళ్లలో విషాహారం తిని పిల్లలు చనిపోతుంటే, వందలాది మంది ఆస్పత్రి పాలవుతుంటే ప్రభుత్వంలో చలనం లేదు. దీనికి కూడా కూడా కేసీఆర్, కేటీఆర్ కారణం అని భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. 9 నెలల కింద వండిన భోజనాన్ని మీరు ఇప్పుడు పెడుతున్నారా..? అని భట్టిని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క కూడా విజ్ఞతను కోల్పోయి మాట్లాడుతున్నారు. రేవంత్ భాష మాట్లాడితే, ఆయన లాగా అబద్దాలు మాట్లాడితేనే సీఎం అవుతానని

..మిగతా 2 లో



# ప్రపంచమే మాకు పోటీ

- ఏపీ, కర్ణాటక లాంటి రాష్ట్రాలతో పోటీ లేదు
- హైదరాబాద్ ఐటీని అభివృద్ధి చేసింది రాహుల్ గాంధీ
- కొనసాగించింది వైఎస్, చంద్రాబు ..కేసీఆర్ చేసిందేమీ లేదు
- పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం :సీఎం రేవంత్ రెడ్డి

> ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ హైదరాబాద్‌లో మరో క్యాంపస్ అందుబాటులోకి తెచ్చింది. కోకాపేటలోని జీఏఆర్ టవర్‌లో 10 లక్షల చదరపు అడుగుల్లో ఏర్పాటు చేసిన కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో దాదాపు 15 వేల కొత్త ఉద్యోగావకాశాలు రానున్నాయి.




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'అమెరికా, దక్షిణ కొరియా పది రోజుల పర్యటన తర్వాత ఈరోజే తిరిగి వచ్చాము. అమెరికా, కొరియాలో మేం కలిసిన ప్రతి ఒక్క

..మిగతా 2 లో

## గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి పతాకావిష్కరణ

- అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగం
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు
- సాయంత్రం సీతారామ ప్రాజెక్ట్ పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ బహిరంగసభ
- అక్కడే మూడో విడత రుణమాఫీ నిధుల విడుదల



..మిగతా 2 లో

# దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


- దేశ గౌరవం, ఐక్యతను చాటే వేడుక
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ ప్రజలందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు 140 కోట్ల ప్రజానీకం ఎంతో సంబరంగా జరుపుకొనేందుకు సిద్ధమవుతోందని అన్నారు. దేశ గౌరవం, ఐక్యతను చాటే ఈ వేడుక మనకందరికీ గర్వకారణమని అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం మాట్లాడారు. ఆర్థిక, క్రీడా, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో దేశం సాధించిన విజయాలను తన ప్రసంగంలో రాష్ట్రపతి ప్రశంసించారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు

..మిగతా 2 లో



# సుంకిశాల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం

- ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ బదిలీ
- ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు
- నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సుంకిశాల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. సుంకిశాల ప్రాజెక్టులో సైడ్ వాల్ కూలిన ఘటనపై జలమండలి ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ విచారణ జరిపి నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. నివేదిక ఆధారంగా విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంది. ప్రాజెక్టు కన్స్ట్రక్షన్ సర్కిల్ 3లో పనిచేస్తున్న సీజీఎం కిరణ్ కుమార్, జీఎం మరియా రాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీశ్లను సస్పెండ్ చేసింది. అలాగే నిర్మాణ సంస్థకు షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హైదరాబాద్‌కు తాగునీరు అందించే సుంకిశాల ప్రాజెక్టు వద్ద నిర్మాణంలో ఉన్న పంప్‌హౌస్ నీట మునిగింది. నాగార్జునసాగర్‌కు భారీగా వరద నీరు పోటెత్తడం, ఒక్కసారిగా పంప్‌హౌస్ రెండో సొరంగ మార్గం నుంచి ప్రవాహం ఉధృతంగా రావడంతో టన్నెల్ ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రక్షణ గోడలోని ఒక ప్యానెల్ కొట్టుకుపోయాయి. దీంతో 83 మీటర్ల లోతులో ఉన్న పంప్‌హౌస్‌లోని సంపు పూర్తిగా నీటితో నిండిపోయింది. ఆ సమయంలో అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 510 అడుగులకన్నా

..మిగతా 2 లో



# పార్కింగ్ లొల్లి!

- నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద తిరగబడ్డ వాహనదారులు
- ఫ్రీ పార్కింగ్ దగ్గర ఫీజు తీసుకోవడంతో గొడవ

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ మెట్రో స్టేషన్ల వద్ద కొన్ని చోట్ల ఉన్న ఉచిత వాహనాల పార్కింగ్ ను ఉన్నట్టుండి పెయిడ్ చేయడం వివాదానికి దారి తీసింది. గురువారం (ఆగస్టు 14) నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న పార్కింగ్ స్థలంలో నిర్వాహకులు పెయిడ్ పార్కింగ్ అని చెప్పడంతో అది పెద్ద వివాదానికి దారి తీసింది. చాలా సేపు వాహనదారులకు నిర్వాహకులకు మధ్య ఘర్షణ చెలరేగింది. చాలా ఏళ్లుగా మెట్రో ప్రయాణికులు తమ వాహనాలను ఆ స్థలంలో ఫ్రీగా పార్కింగ్ చేసుకుంటున్నారు. కానీ, గురువారం నుంచి నిర్వాహకులు పెయిడ్ అని చెప్పడంతో వాహనదారుల నుంచి విపరీతమైన వ్యతిరేకత ఎదురైంది.

**పని చేయని యాప్**

పైగా ఒక ప్రత్యేకమైన యాప్ డౌన్ లోడ్ చేసుకొని, దాని ద్వారా

..మిగతా 2 లో

# బీఆర్ఎస్ కు బుద్ధి రాలేదు

- మా పర్యటనలపై విష ప్రచారం చేస్తోంది
- మా టూర్ సక్సెస్ అయ్యిందో ఫ్లాప్ అయ్యిందో ప్రజలకు తెలుసు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మా పర్యటనలపై బీఆర్ఎస్ విషప్రచారం చేస్తోందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఫైర్ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా , దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, బృందం తిరిగి బుధవారం హైదరాబాద్‌కు వచ్చింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. తమ పర్యటన ఫ్లాప్ అయిందో, సక్సెస్ అయిందో ప్రజలకు తెలుసున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎవరు ఫ్లాప్ అయ్యారో తెలిసి పోయిందన్నారు. బీఆర్ఎస్

..మిగతా 2 లో




# తెలంగాణ నుంచి రాజ్యసభకు సింఘ్వీ

- కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం
- తెలంగాణ నేతలకు మొండిచేయి
- అందెశ్రీ ఆశలు గల్లంతేనా?
- సింఘ్వీ ఎంపికపై కాంగ్రెస్ లో అసంతృప్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కేకే రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్విని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించింది. తెలంగాణ సీనియర్ నేత కే కేశవరావు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి

..మిగతా 2 లో





# జెన్కో సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ

- వారిచ్చే నివేదిక ఆధారంగానే నిర్ణయాలు
- కాళేశ్వరం, లిఫ్ట్ ఇరిగేషన్లకు ఎంత విద్యుత్ వాడుతున్నారు
- పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కోరిన మంత్రి
- కొత్తగా దరఖాస్తులకు గృహజ్యోతి వర్తింపజేయాలని ఆదేశం
- విద్యుత్ అధికారులతో డిప్యూటి సీఎం సమీక్ష

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

జెన్ కో నిర్వహించే విద్యుదుత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. విద్యుదుత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కమిటీ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన

..మిగతా 2 లో



## ఈడీ కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ బుధవారం నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ధ్రువీకరించింది. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండు సంవత్సరాల పాటు, లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈడీ డైరెక్టర్‌గా

..మిగతా 2 లో



# దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి**

కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం గిరిజనలు చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, తిల్కా మాంజి, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్, ఫులోఝానో తదితరులు చేసిన అసమాన త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకొంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంత్యుత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకోనున్నామని చెప్పారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళిగా కొత్త క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, గత కొన్నేళ్లుగా మౌలిక సదుపాయాల రంగంలో ఎంతో పురోగతి సాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు, నౌకాశ్రయాలతో సహా వివిధ రంగాల్లో మౌలిక వసతుల కల్పన కొత్తపుంతలు తొక్కిందని అన్నారు. 2020లో ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టిందన్నారు



# సుంకిశాల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

తగ్గితే హైదరాబాద్‌కు నీటి తరలింపు కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీరు తరలించేందుకు వీలుగా నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పాల్తితండాలో సుంకిశాల గట్టు వద్ద పంప్‌హౌస్ నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో జలమండలి శ్రీకారం చుట్టింది. 2021 మార్చి 16న ప్రభుత్వం మేఘా సంస్థకు పనులను కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. తొలుత రూ.1,450 కోట్ల అంచనా వ్యయంతో పనులు కేటాయించగా అక్టోబరు 2022లో వ్యయాన్ని రూ.2,214 కోట్లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. పనులు 70 శాతం పూర్తయ్యాయి. వివిధ లోతుల్లో నీటిని తీసుకునేందుకు వీలుగా పంప్‌హౌస్ నుంచి మూడు సొరంగాలు(టన్నెళ్లు) నిర్మిస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో 455 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మొదటి సొరంగాన్ని, 504 అడుగుల లోతు నుంచి తీసుకునేందుకు రెండోది, 547 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మూడోది నిర్మిస్తున్నారు.పంప్‌హౌస్, కృష్ణానదికి మధ్య కేవలం 192 మీటర్లు మాత్రమే దూరం ఉంది. వరద వచ్చిన సమయంలో ఆ ఉద్ధృతి తాకిడి పంప్‌హౌస్‌లోకి చేరకుండా రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు. వచ్చే వేసవిలోగా నీరు అందించాలనే ఉద్దేశంతో మధ్య టన్నెల్ పనులు పూర్తిచేసే క్రమంలో సంపువైపు టన్నెల్ ముందు భారీ గేటు ఏర్పాటు చేశారు. రిజర్వాయర్ వైపు ఉన్న మట్టిని తొలగించారు. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికిగానీ మధ్య టన్నెల్ స్థాయి వరకు వరద రాదని భావించారు. 'దానికి భిన్నంగా దాదాపు 3.5 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో సాగర్ వద్ద అకస్మాత్తుగా ఒత్తిడి పెరిగి ఈ నెల 2న ఉదయం 7 గంటల సమయంలో టన్నెల్‌లోకి భారీ వరద చేరింది

# జెన్కో సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ

**మొదటిపేజీ తరువాయి**

చర్యల గురించి నివేదిక ఇవ్వాలని స్పష్టంచేశారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుదుత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విద్యుత్ శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి బుధవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో పూర్తి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మార్ మరమ్మతులు చేయాలా? లేక కొత్తది కొనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని పేర్కొన్నారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని భట్టి ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలుచేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు. అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని, మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ప్రపంచమే మాకు పోటీ



**మొదటిపేజీ తరువాయి**

వ్యాపారవేత్త, కార్పోరేట్ లీడర్స్ తెలంగాణ, హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలంగా స్పందించారు. మా విదేశీ పర్యటన ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులు హామీ రాగా, వాటి ద్వారా 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. త్వరలోనే ఆ కంపెనీలతో మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనున్నాం. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం' అన్నారు.

**ఫ్యూచర్ తెలంగాణ స్టేట్ ఇలా ఉండనుంది..**

తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తులో మూడు రింగ్స్ ఉన్నాయి. మొదటిది కోర్ అర్బన్ ఏరియా హైదరాబాద్‌గా ఉంటుంది. రెండోది సెమీ అర్బన్ ఏరియా. ఇక్కడ మేము తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. మూడోది రీజనల్ రింగ్ రోడ్ (RRR) బయట ఉన్న రూరల్ తెలంగాణ ఓ క్లస్టర్ గా ఉండనుంది. అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆసియాలోనే అత్యుత్తమ గ్రామాలను ఇక్కడ అభివృద్ధి చేస్తాం. వచ్చే 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం. కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చా. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. హైదరాబాద్ నగరానికి నాలుగు వందల ఏళ్లకు పైగా చరిత్ర ఉంది.



# గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి పతాకావిష్కరణ

- **అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగం**
- **అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు**
- **సాయంత్రం సీతారామ ప్రాజెక్ట్ పైలాన్ ఆవిష్కరణ**
- **వైరాలో భారీ బహిరంగసభ**
- **అక్కడే మూడో విడత రుణమాఫీ నిధుల విడుదల**

విశాలభారతి,స్టేట్ బ్యూరో: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్ట్ సందర్భంగా గురువారం గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇక ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదయం 8:30 గంటలకు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తారు. 9.20 గంటలకి పరేడ్ గ్రౌండ్ చేరుకొని సైనికుల స్మారకానికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు గోల్కొండ కోటకు చేరుకొని పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర్య వేడుక సంబురాల్లో పాల్గొని.. అనంతరం పలువురికి సేవా, పురస్కార పథకాలు అందజేస్తారు. గోల్కొండ కోట జెండా వందనం కార్యక్రమం అనంతరం.. ఉదయం 11.45 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు బయలుదేరుతారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12:50 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకుంటారు. పుసుగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ,అనంతరం పంప్ హౌజ్ స్విచ్ ఆన్ చేసి..అక్కడే మీడియాతో మాట్లాడతారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరా చేసుకొని...మూడో విడత 2లక్షల వరకు ఉన్న రైతు రుణమాఫీ ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

# తెలంగాణ నుంచి రాజ్యసభకు సింఘ్వీ

**మొదటిపేజీ తరువాయి**

కూడా రాజీనామా చేశారు. దీంతో అలా ఖాళీ అయిన స్థానానికి ఈ మధ్యే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. కాగా కాంగ్రెస్ నిర్ణయంపై సొంత పార్టీ నేతలు రగిలిపోతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ నేతలు వీహెచ్ లాంటి వారికి మొండిచేయి దక్కింది. ఇక అందెశ్రీ ఆశలు కూడా గల్లంతయ్యాయి. తెలంగాణ నుంచి కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నేత అభిషేఖ్ మను సింఘ్వీ రాజ్యసభకు వెళ్లనున్నారు. కేకే వదులుకున్న ఎంపీ సీటు నుంచి ఆయన్ని పెద్దల సభకు పంపిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది బీఆర్ఎస్ రాజీనామా చేసి అధికార పార్టీలోకి చేరిపోయారు. అలానే అప్పటి వరకు బీఆర్ఎస్ ఎంపీగా, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా కేశవరావు పార్టీ మారారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2020లో బీఆర్ఎస్ పార్టీ తరఫున కేకే రాజ్యసభకు ఎంపికయ్యారు. ఆయన పదవీ కాలం ఇంకా రెండేళ్లు ఉంది. అయినా అనర్హత వేటు పడక ముందే తన పదవికి రాజీనామా చేశారు. ముందు కేకే కుమార్తె, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇంకా రెండేళ్ల పదవీ కాలం ఉండగానే కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేశవరావు తన ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అలా రాజీనామా చేసిన కొన్ని రోజులకే ఆయన అభ్యర్థనను రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఆమోదించారు. ఆ స్థానం ఖాళీ అయినట్లుగా నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. దీంతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయినట్టు అందులో పేర్కొన్నారు. ఈ మధ్య దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పదికిపైగా రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వేసింది. అందులో తెలంగాణ నుంచి ఒక స్థానం ఖాళీ ఉన్నట్టు పేర్కొంది. ఆ ఒక్క స్థానం ఎలాగూ కాంగ్రెస్ నేతకు దక్కే అవకాశం ఉంది. అందుకని ఆ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నేతగా ఉన్న అభిషేఖ్ సింఘ్వీకి ఇస్తున్నారు. గతంలో కూడా ఆయన రాజ్యసభ సభ్యుడిగా సేవలు అందించారు. ఇప్పుడు మరోసారి ఆయన్ని కాంగ్రెస్ పెద్దలక సభకు పంపిస్తోంది.

# భట్టికి విజ్ఞత ఉందా?

**మొదటిపేజీ తరువాయి**

భట్టి విక్రమార్క అనుకుంటున్నారేమో..? పాపం సీఎం కాలేరు.. కానీ ఉన్న గౌరవం పోతది. హాస్టల్స్‌లో పరిశుభ్రతకు బీఆర్ఎస్ కారణమని మాట్లాడుతున్నారు. నువ్వు ముఖం కడుక్కోకుండా మీరు కారణమని మాట్లాడడం సరికాదని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉత్తమ్ కుమార్ రెడ్డి.. అధికారుల వద్ద సమాచారం తీసుకోండి**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అర్థమై మాట్లాడుతాడు లేదో అర్థం కావడం లేదు. సీతారామ ప్రాజెక్టుకు మేం అనుమతులు తెచ్చామని అంటున్నారు. ఉత్తమ్ మాటలు విని జనాలు నవ్వుకుంటున్నారు. 2018లో మొదలైంది ప్రాజెక్టు కరస్పాండెన్స్. వరుసగా నాలుగు సంవత్సరాలు కేంద్రంతో పాటు అన్ని సంస్థలతో మాట్లాడితే అనుమతులు వచ్చాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి భవిష్యత్‌లో తప్పు మాట్లడొద్దు.. అధికారుల వద్ద సమాచారం తీసుకోండి. మీరు అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు సీతారామపై కేంద్రానికి ఒక్క లేఖనైనా రాశారా..? ఇరిగేషన్ రంగంపై నీవు సీఎం అధికారులతో రివ్యూ చేశారా.. మీకు సోయి ఉందా అని జగదీశ్ రెడ్డి నిలదీశారు.



**కేసీఆర్ గర్జిస్తే అసెంబ్లీలో తీర్మానం పెట్టారు..**

కృష్ణా నదిని అధికారులు కేఆర్ఎంబీకి అప్పజెప్పి వస్తే మీకు సోయి లేదు. ప్రమాదం జరుగుతుందని హరీశ్‌రావు గ్రహించి మీకు సూచనలు చేశారు. అప్పుడు నిద్ర మేల్కొని జరిగిన తప్పు సరి చేసుకుంటే పోయేది.. కానీ బీఆర్ఎస్ మీద తిరగబడ్డారు. చివరకు కేసీఆర్ గర్జిస్తే అసెంబ్లీలో తీర్మానం పెట్టారు.. కృష్ణా నదిని మేం కేఆర్ఎంబీకి అప్పజెప్పడం లేదని. ఆ తర్వాత మీరు మాట్లాడిన ప్రతి అక్షరం అబద్ధమే అని తేలిపోయింది. ప్రాజెక్టుల విషయంలో కూలిపోయింది కారిపోయింది అని అంటున్నారు. మీ కండ్ల ముందు కూలిపోయిన దాని మీద ఇప్పటి వరకు చర్యలు లేవు. ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ కు బుద్ధి రాలేదు

**మొదటిపేజీ తరువాయి**

నాయకుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ రెండు సార్లు ఫ్లాప్ అయ్యిందని, అయినా బుద్ధి రాలేదని, ఇలాగే మాట్లాడితే మరోసారి ఫ్లాప్ అవ్వడం ఖాయమని విమర్శించారు.అనేక కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపాయని వెల్లడించారు. విదేశీ కంపెనీలు స్కిల్ యూనివర్సిటీ ఆలోచనను అభినందించాయని అన్నారు. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణ ఉండబోతుందని, మన రాష్ట్ర ఆలోచనను విదేశీ ప్రతినిధులకు చెప్పామని పేర్కొన్నారు. తమ పర్యటనలో నిమిషం కూడా వృథా చేయకుండా సమయాన్ని తెలంగాణ అభివృద్ధి కోసం వినియోగించామని పేర్కొన్నారు.







# పార్కింగ్ లొల్లి!

**మొదటిపేజీ తరువాయి**

చెల్లింపులు చేయాలని సూచించారు. ఒకేసారి టూ వీలర్ కు రూ.40 వరకూ వసూలు చేస్తున్నారు. అది కూడా 'పార్క్ హైదరాబాద్' అనే యాప్ నుంచి చేయాలని కండీషన్ పెట్టారు. ఆ యాప్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ కావడం లేదని వాహనదారులు చెబుతున్నారు. అసలే ఆఫీసులకు వెళ్లే తొందరలో ఉన్న వారిని ఈ పార్కింగ్ సమస్య తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది.

నగదు చెల్లించి పార్కింగ్ చేసేందుకు కూడా నిర్వాహకులు అనుమతించకపోవడంతో చాలా మంది వాహనదారులు వారిపై తిరగబడాల్సి వచ్చింది. నిర్వాహకులు మాత్రం సదరు యాప్ డౌన్ లోడ్ చేసుకొని, అక్కడ ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మాత్రమే పార్కింగ్ చేయాలని చెబుతున్నారు. నిన్నటి వరకూ ఇక్కడ ఎలాంటి పార్కింగ్ ఫీజును వసూలు చేయకుండా.. ఇప్పుడు ఉన్నట్టుండి ఇలా చేయడం పట్ల వాహనదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

బైకులు మినిమం 2 గంటల వరకు పార్క్ చేస్తే 10 రూపాయలు. 8 గంటల వరకు పార్క్ చేస్తే 25 రూపాయలు. 12 గంటల వరకు వాహనం పార్కింగ్ చేస్తే 40రూపాయలు కట్టాలి. అలాగే కార్లకు 2 గంటల వరకు పార్క్ చేస్తే 30 రూపాయలు. 8 గంటల వరకు పార్క్ 75 రూపాయలు. 12 గంటల వరకు పార్క్ చేస్తే 120రూపాయలు వసూలు చేయాలని నిర్ణయించారు. గతం లో టాయిలెట్ లు కూడా ఉచితంగా ఉండేది. తరువాత వాటికి కూడా డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టారు. పార్కింగ్ కి డబ్బులు కట్టినా కూడా పార్కింగ్ ఓనర్స్ రిస్క్ అని బోర్డు పెట్టడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు

# ఈడీ కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్

**మొదటిపేజీ తరువాయి**

ఆయన కొనసాగుతారని తెలిపింది.

ఏభై ఏడేళ్ల రాహుల్ నవీన్ 2019 నవంబర్‌లో ఈడీ స్పెషల్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1993 ఐఆర్ఎస్ ఆఫీసర్ బ్యాచ్‌కు చెందిన ఆయన గత ఏడాది సెప్టెంబర్‌లో ఈడీ యాక్టింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇన్‌టర్మ్ ఈడీగా ఆయన హయాంలోనే వేర్వేరు మనీలాండరింగ్ కేసుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖాండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టయ్యారు. ఈడీ డైరెక్టర్‌గా సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలాన్ని తరచు పొడిగించడం సరికాదంటూ సుప్రీంకోర్టు అప్పట్లో స్పష్టం చేయడంతో రాహుల్ నవీన్‌ను ఈడీ యాక్టింగ్ చీఫ్‌గా కేంద్రం నియమించింది.



# మహనీయుల పోరాటాలు ఫలితం స్వాతంత్ర్యం

- **రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**
- **మాజీ సిఎం కేసీఆర్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకూ చేరిన నాడే సంపూర్ణ సార్థకత చేకూరుతుందని అన్నారు. మహాత్మా గాంధీ నడిపించిన భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో శాంతియుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, ప్రజల సహకారంతో పదేండ్ల అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో సబ్బండ వర్గాల అభ్యున్నతి దిశగా దేశ పాలకుల కార్యాచరణ మరింత చిత్తశుద్ధితో అమలుచేసి ఫలితాలు సాధించడం ద్వారా మాత్రమే స్వాతంత్ర్య పోరాట త్యాగధనులకు మనం అర్పించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.





# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకండి

■ ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:** సైబర్ నేర గాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ రాజకుమార్ అన్నారు. బుధవారంనాడు మండలంలోని క్రాస్ రోడ్ లో ప్రజలను కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని టార్గెట్ గా చేసుకొని హ్యాపీ ఇండిపెండెన్స్ డే అంటూ మెసేజ్ పంపించి మీ ఫోన్ పే,గూగుల్ పే లో రివార్డు వచ్చింది అంటూ లింకులు పంపుతారు, ఆ లింకులు క్లిక్ చేస్తే మన బ్యాంక్ ఖాతా లో నుంచి డబ్బులు మాయం చేస్తారని తెలిపారు. ఎవరైనా కొత్త నెంబర్ల నుంచి ఫోన్ చేసి మీ మొబైల్స్ కి వచ్చే ఓ.టి.పి లు అడిగితే ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు. ఈ కేటుగాళ్ళ మాయలో చదువుకున్న వాళ్ళు కూడా పడుతున్నారని అయిన తెలిపారు. అపరిచితమైన కాల్స్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# సీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

■ ప్రజలు బుద్ధి చెప్పిన బుద్ధి లేక రోడ్లెక్కి రాజకీయం చేస్తారా..?
■ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
■ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, విశాలభారతి:** సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్ట్ గత ప్రభుత్వం నిర్మించలేదని,మేము అనడం లేదని కానీ బిఆర్ఎస్ లోనే సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ చేయబడిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ప్రారంభించే తరుణంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజా పాలనపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ వారి ఉనికిని కాపాడుకోవడానికి రాజకీయ లబ్ధి కోసం హైడ్రామాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసత్య ప్రచారాలు చేస్తూ రోడ్లెక్కుతూ ప్రజలలో అభాసపాలుకు గురవుతున్నారని ఆయన హెద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పినపాక నియోజకవర్గంలో ప్రజలు బుద్ధి చెప్పిన నాయకులకు బుద్ధి రాక మళ్ళీ రోడ్లెక్కి రాజకీయ ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆయన ఆరోపించారు.ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వమని ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా సంక్షేమ పథకాలను పేదల దరి చేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని,రైతులు ఆనందంతో ఉన్నారని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఆయన మండిపడ్డారు. త్వరలోనే పినపాక నియోజకవర్గం 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తుంటే కండ్లుండి చూడలేని కబోధులా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, గుడిపూడి కోటేశ్వరావు, కూచిపూడి బాబు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా జీవితం సంతోషాన్ని ఇచ్చింది

■ మాజీ ఎంపీపీ రేగా కాళిక
■ పాలకవర్గానికి ఘనంగా సన్మానం

**కరకగూడెం, విశాలభారతి:** బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో ఇంచార్జ్ ఎంపీడీవో దేవ వర కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్ (మైనింగ్ డిఈ) మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్ అధ్యక్షతన మాజీ ఎంపీపీ, రేగా కాళిక దంపతులకు, జడ్పిటిసి కొమరం కాంతారావు కి, ఎంపీటీసీలు మునీంద్ర, శైలజ కో ఆప్షన్ సభ్యుడు షోందుపాషా, బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు తరుణ్, శ్రీకాంత్, మధుసూదన్ లకు శాలువలు , మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ కొత్త మండలం ఏర్పడ్డాక నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వారికి నాయకత్వం వహించిన ఎంపీపీ గారికి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీసీ భాస్కర్, 16 గ్రామపంచాయతీల కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో పర్యటించిన రాచకొండ కమిషనర్

■ విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత
■ కమిషనర్ సుధీర్ బాబు

**రాచకొండ, విశాలభారతి:** కమిషనర్ గా సుధీర్ బాబు ఐపిఎస్ బాధ్యతలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నూతన పంథాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా అధికారులు, సిబ్బందికి మార్గదర్శకత్వం చేశారు. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ప్రేరణ కలిగించేలా కమిషనర్ స్వయంగా ఎల్బి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి ప్రజలతో మమేకమై పని చేయాలనీ, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని అదుపులో పెట్టాలని ఆదేశించారు. పలు వీధుల్లో స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

■ ఓయులో ఇస్రో సేవాలు భేష
■ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీలత

**విశాలభారతి, ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇస్రో శాస్త్రవేత్తలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి తీరుతెన్నులు వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీలత మాట్లాడుతూ. ఇస్రో పరిశోధనల్లో భాగస్వామ్యం అయ్యేందుకు విద్యార్థులకున్న అవకాశాలను వివరించారు. మరో ఇస్రో శాస్త్రవేత్త పి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ. భారత అంతరిక్ష సాంకేతికర అభివృద్ధిలో డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పాత్రను హైలైట్ చేశారు. చంద్రునిపై నీటిని కనుగొనటం, చంద్రుని దక్షిణ ధృవంపై మొదటి ల్యాండింగ్, మార్స్ మిషన్లు వంటి విజయాలను ప్రస్తావించారు. అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ప్రపంచానికి నాయకత్వం వహిస్తోందని అన్నారు. విద్యార్థులు విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించాలన్న ఆయన ఇస్రో గత, వర్తమాన, భవిష్యత్తు ప్రయత్నాల సమగ్ర అవలోకనాన్ని వివరించారు. కార్యక్రమానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పైడిమర్రి. చంద్రశేఖర్ అధ్యక్షత వహిస్తూ విశ్వవిద్యాలయంలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అంతరిక్ష పరిశోధనలో విద్యార్థులకు మద్దతు ఇచ్చే సౌకర్యాలను హైలైట్ చేశారు. విజయవంతమైన చంద్రయాన్3 మిషన్‌కు గుర్తుగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రొఫెసర్ పెరుమల్ల.నవీన్ కుమార్‌ను ప్రొ. పి.చంద్రశేఖర్ అభినందించారు. కన్వీనర్ ఆచార్య పి. నవీన్ కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఇస్రోతో ఉస్మానియా విశ్వవిద్యాలయం కలిసి పనిచేసి సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రొ. పి.నవీన్ కుమార్, ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్,పి. ప్రదీప్ కుమార్, డాక్టర్ పి. శ్రీలత లకు భారతదేశం లో అంతరిక్ష పరిశోధనకు అందించిన కృషికి గుర్తింపుగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ తరపున 2024కి గాను డాక్టర్ విక్రమ్ సారాభాయ్ స్మారక అవార్డును అందించారు. తెలంగాణ స్టేట్ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ ట్రైనింగ్ (TSAT), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ (ITE&C), తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్, IETE ఓయూ స్టూడెంట్స్ ఫోరం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అశోక్, సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడి ఈ. గట్టియ్య పాల్గొన్నారు.



# ఎంఈఓ పూల్చంద్ ఆస్తులపై ఏసీబీ దాడులు నిర్వహించాలి

■ అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ యధాచగా దందా కొనసాగిస్తున్న ఎంఈఓ
■ లంబాడి బిడ్డ అయిన అగ్రకుల బిడ్డ అయిన అవినీతి చేస్తే సహించేది లేదు

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాలకు ఇన్చార్జి ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ పుల్చంద్ ను తక్షణమే సస్పెండ్ చేసి అతని ఆస్తుల పై సమగ్ర విచారణ జరిపించాలి అని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే ఎంఈఓ పుల్చంద్ 8 మండలాలకు ఇంఛార్జి వహిస్తూ గిరిజన ప్రాంతంలో గిరిజనుడు అనే ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. డోర్నకల్ మండలంలోని తనకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం ఈ మండల విద్యాశాఖ అధికారి తనకు ఇష్టం వచ్చినట్టు అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. డోర్నకల్ మండలంలోని టీచర్ల సర్దుబాటు విషయంలో తనకు అనుకూలమైన ఉపాధ్యాయ సంఘంకు, టీచర్లకు అక్రమంగా సర్దుబాటు చేశారు. ఎంపీపీఎస్ డోర్నకల్ పాఠశాలలో 46 మంది విద్యార్థులకు 4 గురు ఉపాధ్యాయులు ఉన్నారు కానీ ఎంఈఓ అదే పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ వేసినారు. ఎంపీపీస్ రావిగూడెం పాఠశాలలో 51 మంది విద్యార్థులకు 1 టీచర్ మాత్రమే వున్నారు. కానీ ఈ పాఠశాలలో ఏ ఒక్కరికి డిప్యూటేషన్ ఇవ్వలేదు. ఎంపిపి పకీర తండా పాఠశాలలో 35 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఎవరికి డిప్యూటేషన్ ఇవ్వను అని అన్నారు. కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు భూక్యా తరుణ నాయక్,పట్టణ నాయకులు ఆదిత్య నాయక్, బదావత్ సాయి రామ్, తేజావత్ యశ్వంత్, గుగులోతు సాగర్,సిద్ధార్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు నీళ్లు బూర్గంపాడుకి ఇవ్వాలి

■ సిపిఎం పార్టీ డిమాండ్

**బూర్గంపాడు, విశాలభారతి:** సీతారామ ప్రాజెక్టు నీళ్లు బూర్గంపాడు మండలానికి కూడా ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీతారాం ప్రాజెక్టు వాటర్ బిజీ కొత్తూరు, తుమ్మలచెరువుకు ప్రాజెక్టు నీళ్లు కలపాలని అదేరకంగా టేకుల చెరువు గ్రామ చెరువుకి ప్రాజెక్ట్ నీళ్లు ఇవ్వాలని, రైతు పొలాలకు వేల ఎకరాలకి సాగునీరు, తాగునీరు అందించొచ్చని అన్నారు. ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఈ ప్రాంతంలో ఇవ్వకుండా డైరెక్ట్ గా తీసుకువెళ్లాలని చూస్తున్నారని సిపిఎం పార్టీ రైతులకి తాగునీరు యువకున్న తీసుకెళ్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు నీరు ఇవ్వకుండా తీసుకుపోతే పెద్ద ఎత్తున రైతులు తరఫున పోరాటానికి ముందుంటామని అన్నారు. రైతులకు మద్దతుగా రైతులు పక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ,సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, గుంటక కృష్ణ , కనకం వెంకటేశ్వర్లు కందుకూరి నాగేశ్వరావు రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఉన్న పశువులను, కుక్కలను నివారించాలి

■ మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు



**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం పట్టణంలో మెయిన్ సెంటర్లలో రోడ్లమీద పశువులు సంచరించడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు రోడ్లకు అడ్డంగా పడుకోవడం సంచరించడం వలన ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని అలాగే కుక్కలు అధికంగా రోడ్లమీద పదుల సంఖ్యలో సంచరించడం కొట్లాడుకోవడం వలన వస్తున్న వాహనాలకు తగలడం జరుగుతుందని దాని వలన అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. వాహనాలు పోతుంటే వాహనాల పైకి ఎగబడుతున్నాయని కరుస్తున్నాయని వీటివలన భద్రాచలం ప్రాంతంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పట్టణ పురవీధుల్లో సంచరిస్తున్న పశువులను అలాగే కుక్కలు గుంపులు గుంపులుగా చేరి వచ్చిపోయే వాహనాల వెంటబడి కరిసే ప్రయత్నం చేస్తున్నాయని అలా చాలా యాక్సిడెంట్లకు కుక్కలు కారణమవుతున్నాయని పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తక్షణమే వస్తువులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని రోడ్లపై జరిగే యాక్సిడెంట్లను జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.



# మనమందరం ఒకటే కలిసికట్టుగా పనిచేద్దా

■ డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా రామచంద్రనాయక్

**మరిపెడ, విశాలభారతి:** ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు సీతారంపురంలోని మస్జిద్ఎరహమానియా సదర్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయుల ఐక్యత సమ్మేళనం సభ ఇండోర్ స్టేడియంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్ర నాయక్, ఎంబిటి రాష్ట్ర అధ్యక్షుడు అంజాతుల్లా ఖాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. గత ప్రభుత్వం ముస్లింలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి,రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీరా రెడ్డి,టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, అఫ్జల్,రాంలాల్,అంబారిష,బది ఉజ్జమా ,సాదిక్,సాజిద్,సర్వర్,యాకూబ్ పాషా, ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.



# బంజారాల సంప్రదాయానికి ప్రత్యేక తీజ్

■ తీజ్ నిమర్జనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
■ గోర్ బంజారా ఉత్సవ కమిటీ

**కురవి, విశాలభారతి:** బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను కూరవి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో శనివారం నిర్వహించడం జరిగింది. అనంతరం తీజ్ ఉత్సవాలలో భాగంగా 5వ రోజు ఘనంగా బోరడీ ఝుప్కెరో కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం 18న జరిగే తీజ్ నిమర్జనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు. తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ దేవేందర్ నాయక్, కోఆర్డినేటర్ శివవర్మ నాయక్, కోకన్వీనర్ ప్రవీణ్ నాయక్, నవీన్ నాయక్,తరుణ్ నాయక్, భార్గవి, మౌనిక, అనూష తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో 100 శాతం ఆదివాసులకే ఉద్యోగాలు కేటాయించాలి

■ తుడుందెబ్బ డిమాండ్

**మణుగూరు, విశాలభారతి:** ఏజెన్సీలో 100 శాతం ఆదివాసులకే ఉద్యోగాలు కేటాయించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి డిమాండ్ చేశారు. బుధవారం నాడు మణుగూరు మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టికల్ 244 , ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగ నియమాకాలలో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గురుకులలాల్లో గత కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులను ఉన్నంత స్థాయికి తీసుకెల్లిన ఘనత అని పేర్కొన్నారు. గిరిజన గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు డైరెక్ట్ రిక్రూట్మెంట్ లో గానీ, ప్రమోషన్ లో గాని, ట్రాన్స్ఫర్ స్లోగానే, 317 లోగాని ఆదివాసి గిరిజన పార్ట్ టైం మిత్రులు సెలెక్ట్ అయ్యారన్నారు. అయితే వీరి నియమాకాలు డెమోలు పరీక్షలు ఆధారంగానే కేవలం ఐటిడిఏ పరిధిలోనే జరిగాయి, వీరిలో గిరిజన అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఏజెన్సీ పరిపాలకుడు భద్రాచలం ఐటీడీఏ పిఓకి మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటి మధు, జిల్లా అధ్యక్షులు గోగెల నారాయణ తదితరుల పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
గురువారం, 15.08.2024 | హైదరాబాద్




## వసతి గృహాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

- సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- క్రమం తప్పకుండా పారిశుద్ధం , పరిసరాల పరిశుభ్రత చేపట్టాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచనలు

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర కలాన్ జిల్లా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లా లోని వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతివారం వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీ నిర్వహించి, త్రాగునీటి వసతి, విద్యార్థులకు అందుతున్న ఆహారం, మరుగుదొడ్ల సదుపాయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కాచిన నీటిని విద్యార్థులకు అందించాలని, విద్యార్థిని, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వసతి గృహాలలో ఉండి చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో మర్మమతులు చేయించాల్సిన కిటికీలు, డోర్లు, విద్యుత్ సరఫరా వంటి వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే చేపట్టాలని, సమస్యలు ఉన్నట్లయితే పంచాయతీ సెక్రెటరీలు, లోకల్ బాడీస్ వారి సహకారంతో చేయించాలని తెలిపారు. వసతి గృహాల వార్డెన్లతో ప్రతి వారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమస్యల గురించి ఆరా తీసి పరిష్కరించేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని సూచించారు. వసతి గృహాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధం చేపట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రామరావ్, రామేశ్వరి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సీపీఓ సౌమ్య, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నష్టం వాటిల్లకుండా జాతీయ రహదారి విస్తరణ పనులు

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో కలిసి పటాన్ చెరులో పర్యటన

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా జాతీయ రహదారి విస్తరణ పనులు చేపడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారతో కలిసి రహదారులు మరియు భవనాల శాఖ అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో.. విస్తరణ మూలంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపార సమస్యలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఇటీవల తమ దృష్టికి తీసుకుని రావడంతో.. క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని గణపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడుతూ..రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మేయర్ తోటకూర అజయ్ యాదవ్.

**బోడుప్పల్, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్ పెంటరెడ్డి కాలనీ లో స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహా ఆధ్వర్యంలో 6లక్షల నిధులతో పార్క్ ప్రహరీ గోడ శంకుస్థాపన చేసి అనంతరం 25వ డివిజన్ ఇందిరానగర్ కాలనీ లో 10 లక్షల నిధులతో రోడ్డు శంకస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి

- రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ
- రక్తదాన శిబిరం ప్రారంభించిన గూడెం మధుసూదన్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు, కీర్తి శేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జివీఆర్ జయంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వీరాజ్, భవాని ఆంజనేయులు, వహీద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఇందు కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి
- శ్రీ ఇందు కళాశాల చైర్మన్ గంగినేని వెంకట్ రావు

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలోని శేరిగూడ శ్రీ ఇందు కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే 14 వ పట్ట బద్రుల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ ఇందు కళాశాల చైర్మన్ గంగినేని వెంకట్ రావు , డిఆర్డివో యువశాస్త్రజ్ఞులు నాగేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రాష్ట్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్న తరుణంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అనుకూలంగా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. శ్రీ ఇందు కళాశాలలో ప్రతి ఏటా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరుగుతాయని ఈ సంవత్సరం కూడా జరగాయని తెలిపారు. ఇప్పటికీ క్రింది కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అనేకమంది వివిధ రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అను చక్రవర్తి, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు రామకృష్ణారావు ,యాదగిరిరావు హెచ్ఓడీలు అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు






## హెచ్ఏడబ్ల్యు యూనియన్‌కు ఐ ఎన్ టియుసి యూనియన్ మద్దతు

**కూకట్ పల్లి, విశాలభారతి:** హెచ్.ఏ.ల్ పరిశ్రమలో జరబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఏడబ్ల్యు) యూనియన్ కు ఐ. యన్.టి.యు.సి యూనియన్ మద్దత్తు ప్రకటిస్తున్నట్లు ఆయా సంఘాల యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఆగస్టు 30వ తేదీన జరగనున్న యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐ.యన్.టి.యు.సి నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్ కు మద్దత్తు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐ.యన్.టి.యు.సి నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గసభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుండి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దత్తు ప్రకటించారు.వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్ఏడబ్ల్యు యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నాము అని హెఛ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐ.యన్.టి.యు.సి) ప్రధానకార్యదర్శి కర్కనాగరాజు తెలిపారు.




## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- చైర్మన్ డా.కె.సదానంద్
- లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ ఘనంగా ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకలు..

**సికింద్రాబాద్ , విశాలభారతి:** విద్యార్థులలో బాల్యం నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని అప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మన్ డా.కె.సదానంద్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ ఓల్డ్ ఆల్వాల్ లో బుధవారం పాఠశాల ప్రాంగణంలో 'ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకను' ఆనంద , ఉత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకలో లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ చైర్మన్ డా. కె. సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతి సదానంద్, డైరెక్టర్ కె .శరత్ చంద్ర భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ శివిలీ రాయ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ చైర్మన్ డా. కె. సదానంద్ మాట్లాడుతూ. ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడు ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ, తన సమూహానికి, దేశానికి ఎనలేని సేవ చేస్తాడనడంలో అతిశయోక్తి లేదన్నారు. మార్గం తెలిసిన మనిషి చక్కటి బాటని చూపి, దిశా నిర్దేశం చేస్తాడని, అతడే ఉత్తమ నాయకుడు కాగలడని ఇటువంటి ఉత్తమ లక్షణాలు కలిగిన విద్యార్థి నాయకులను విచక్షణతో ఎంచుకున్న విద్యార్థులైన మీరందరూ అభినందనీయులు అన్నారు.విద్యార్థి నాయకులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రారంభ దశ నుండి ఈ వేడుకను ఎంతో సమర్థవంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో తాము నిర్వర్తిస్తున్నామన్నారు. తమ విద్యా సంస్థ నాణ్యమైన విద్యతో పాటు సాహిత్య, సామాజిక, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థుల నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నామని, తమ విద్యాసంస్థలోని ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరునిగా ఎదగటానికి తమ వంతు కృషి చేస్తూ, వారి వెన్నంటే ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కె. శరత్ చంద్ర భార్గవ్ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు అందజేస్తూ పాఠశాలలో వారు చేపట్టవలసిన నిర్వర్తించవలసిన బాధ్యతలను తెలుపుతూ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, డ్రిల్, పిరమిడ్, ఒలింపిక్ క్రీడోత్సవాల ప్రాముఖ్యత కలిగిన అంశాలను ప్రదర్శించి, ఆహుతుల మన్ననలను అందుకున్నారు. ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగించారు.



## హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలి

- ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేషనల్ కాన్ఫరెన్స్
- ముగిసిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్

**విశాలభారతి, హైదరాబాద్:** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబాజీ, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కుమార్ జి అధ్యక్షతన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ టిఎన్జీవో కేంద్ర సంఘ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సమక్షంలో ముగిశాయి. ఈ సందర్భంగా వారు పెండింగ్ ఉన్న నాలుగు డిఏను వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నిధులతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందడానికి ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ లైబ్రరీ మరియు వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీత భత్యాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఉపశమనం కలిగించేందుకు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 10 లక్షల వరకు పెంచాలని తీర్మానం చేశారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియంలో కొత్తగా చేర్చబడిన ఉద్యోగులు, కార్మికులు, రైతుల చట్టబద్ధమైన హక్కులకు విరుద్ధమైన సెక్షన్లను రద్దు చేయాలని టిఎన్జీవో సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ హుస్సేనీ (ముజీబ్) జాతీయ కార్యవర్గం ముందు ఒక తీర్మానాన్ని ఉంచారు.



## యువతలో మార్పు తెచ్చేందుకే మిషన్ పరివర్తన్

- కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి

**అనంతగిరి, విశాలభారతి:** గంజాయి మాద ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా యువతలో అవగాహణ తెచ్చేందుకే కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి జిల్లా ఎస్పీగారి ఆదేశాల మేరకు పరిధిలోని అమీనా బాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో అనంతగిరి పోలీసు వారి ఆధ్వర్యంలో గంజాయి మాదకద్రవ్యాల నిషిద్ధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఒక్కసారి వీటికి బానిస అయితే జీవితంలో కోలుకోవడం చాలా కష్టం అవుతుందని అన్నారు. ఒక్కసారి గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే ఆరు నెలల వరకు దీని యొక్క ప్రభావం శరీరంలో ఉంటుందని అన్నారు.ఒకసారి గంజా సేవించి పట్టుబడితే పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు అయ్యి జైలుకు వెళ్తే జీవితంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని అన్నారు. గంజాయి ఎవరైనా తీసుకుంటున్న సమాచారం తెలిసిన, క్రయవిక్రయాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి 100 నెంబర్ కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది రమేష్,రవి నాయక్, పాషా, పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,అధ్యాపక బృందం,మాజీ సర్పంచ్ డా ముత్తి నేని కోటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మలకు బియ్యం వితరణ



**పినపాక, విశాలభారతి:** మల్లారం గ్రామంలోని కొత్తపల్లి లక్ష్మి (80)గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించారు, పినపాక మండల అధ్యక్షుడు గుడిసెల రామరాజు ఆ విషయాన్ని తెలుసుకుని ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయంగా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం రాంబాబు, పడిగా నరసింహారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడల్లో ఆరోగ్య శిబిరం

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి చంద్రుపట్ల గ్రామపంచాయతీలోఎస్సీ కాలనీలో డాక్టర్ రహీం ఆధ్వరంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మలేరియా టైఫాయిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కాల్చి చల్లార్చిన మంచి నీరును త్రాగాలని. దోమలు నివారించేందుకు దోమతెర ప్రతి ఒక్కరు వాడాలనిమనం తీసుకునే ఆహారం ఎప్పటికప్పుడు వేడివేడిగా తీసుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి రహిల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వీధిలైట్లు మంజూరు

**మునుగోడు, విశాల భారతి** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో కిష్టాపురం గ్రామంలో బుధవారం వీధిలైట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రమేష్, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, బోయ సురేష్, మునుకుంట్ల రాములు, మునుకుంట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి నూతన ఎస్ఐగా రామకృష్ణ

**ధర్పల్లి, విశాల భారతి :** ధర్పల్లి నూతన ఎస్ఐగా రామకృష్ణ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన డయల్ 100 కు కాల్ చేయాలని తాము వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని అలాగే మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



# సూర్య కళ జ్ఞాపకార్థం విద్యార్థులకు టీషర్ట్స్ బహుకరణ

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి, ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరాజుపల్లి వాస్తవ్యులు దాస నరసయ్య ఉపేందర్ తండ్రిల సౌజన్యంతో వారి తల్లి దాస సూర్య కళ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీషర్ట్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాష్యం రఘు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివినప్పుడే ఉన్నత పౌరులుగా ఎదుగుతారని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని శారీరక మానసిక సామాజిక అంశాలు బాగున్నప్పుడే సాధ్యమని, ఆలోచనతో దాస నరసయ్య ఉపేందర్ లు విద్యార్థులకు టీషర్ట్స్ బహూకరించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ అల్లాడి ప్రభాకర్, కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి సురేష్, ఉపాధ్యాయురాలు మాధవి, నాగమణి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లను తనిఖీ చేసిన తహశీల్దార్

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలంలోని చిన్న మదూరు, దేవరుప్పుల గ్రామాలలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లను తహశీల్దార్ హుస్సేన్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని పరిసరాలను, వంటశాలలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన సమయానికి నాణ్యమైన భోజనం పెట్టాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ వార్డెన్ లకు సూచించారు. అలాగే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్దులను తహశీల్దార్ కోరారు. వారి వెంట ఆర్ఐ రాజు,తదితరులున్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ఈరవత్రి

**బాల్కొండ, విశాల భారతి** నేడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఎగురవేయనున్నారు.78వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో అధికారులు అని ఏర్పాట్లను పూర్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అనిల్ ఈరవత్రి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి,ప్రభుత్వ పథకాల అమలును ప్రజలకు వివరిస్తారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**బాల్కొండ, విశాల భారతి** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి సునిల్ కుమార్ సమక్షంలో గ్రామానికి చెందిన గంగపుత్ర సహకార సంఘం అధ్యక్షుడు ముసిలి ఎర్రన్న, గంగపుత్ర సంఘం కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ పల్లికొండ నరేందర్, ఉపాధ్యక్షుడు తిరుపతి గౌడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్,పల్లె



శేఖర్,బోనాగిరి గంగాధర్, రాజేందర్ గౌడ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





# అగ్నిమాపక రక్షక దళం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో బుధవారం అగ్ని మాపక రక్షక దళం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక రక్షక దళం అధికారి గంగాస్వామి మాట్లాడుతూ ఆకస్మికంగా జరిగే సిలిండర్ ప్రమాదాలు, నీటిలో మునిగిపోవటం,అగ్నికి ఆహుతి అవుతున్న సమయాల్లో మనల్ని మనం ఏ విధంగా కాపాడుకోవాలో వాటి అంశాలపై పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా విద్యార్థులకు ఎక్కడైనా అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ నంబర్లకు ఫోన్ కాల్ చేసి సమాచారాన్ని అందించాలో వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సి.జయపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనల్ని మనం కాపాడుకోవడమే కాదు,ఇతరులను కూడా కాపాడినప్పుడే అది సంఘ సేవ అవుతుందన్నారు.తోటి వారికి సేవలని నిస్వార్థంగా అందించినప్పుడే అది నిజమైన మానవత్వం అవుతుందన్నారు.
విద్యార్థులకు అనేక విషయాలపై సూచనలు చేశారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మారుపాక రంజిత్ కుమార్ ఇటీవల మృతి చెందడంతో యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షుడు గజ్జల రమేష్ వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులు రావడమే లక్ష్యంగా అమెరికాలో పలు సంస్థలతో సంప్రదింపులు జరిపి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో సుమారు రూ 32 వేల కోట్ల పెట్టుబడులతో తెలంగాణ రాష్ట్రానికి ఒప్పందాలు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే వరంగల్ టెక్స్టైల్ రంగాన్ని అభివృద్ధి చేయాలని 20 కి పైగా సంస్థలతో చర్చలు జరిపి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో ఉంచాలని ఆలోచనతో భారీ పెట్టుబడులతో అమెరికా, సౌత్ కొరియా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వరాష్టానికి విచ్చేసిన మంత్రులకు అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి రాజు, జక్కుల అనిల్, సాల్మన్ రాజేష్, సుమన్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్ బియ్యం పట్టివేత..

**చింతపల్లి విశాల భారతి** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు కలిగిన నిరుపేదలకు అందించే పిడిఎస్ రేషన్ బియ్యన్ని బుధవారం ఏడు గంటల సమయంలో మల్లారెడ్డి పల్లి గ్రామ శివారులో వాహన తనిఖీ చేయుచుండగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని చింతపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఈ పిడిఎస్ బియ్యం ఎక్వాయిపల్లి, కడ్తాల్ మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన జెనిగల మహేష్, అనే వ్యక్తి వాహనాన్ని పట్టుకొని ఈ బియ్యం ఎక్కడివని ప్రశ్నించగా సమాధానం ఇవ్వకపోవడంతో చింతపల్లి ఎస్సై బి, యాదయ్య వారి సిబ్బందితో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**

**మునుగోడు, విశాల భారతి** మునుగోడు మండల కేంద్రంలో తిరంగ యాత్ర అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం జనగణ గీతాలాపన కార్యక్రమం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, ప్రోగ్రాం ఇంచార్జ్ బోడిగే అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి హాజరు కావడం జరిగింది. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ దేశ రక్షణ కోసం మేము సైతం అంటూ జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, నకరెకంటి లింగస్వామి, సీనియార్ నాయకులు వేదాంతం గోపి నాథ్, తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ గా అనంతరావు

**హైదరాబాద్, విశాల భారతి** 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని ఆబిడ్స్ లో రీగల్ హోటల్లో జాతీయ మానవ హక్కుల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్గా దేశ్పాండే అనంతరావు నియమితులయ్యారు. ఇందులో భాగంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ చందు కుమార్, నేషనల్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ సెక్రటరీ మామిడాల మనోహర్ ,చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై పేదలకు ఎల్లవేళలా సహకారం అందించి రాష్ట్రంలో ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజానీకానికి ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి సమస్యను పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరు తనను సంప్రదించాలని కోరారు. సమస్యలపై జాతీయ నాయకులకు వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా దేశ్పాండే అనంతరావు సమాజంలో చేసిన



సేవలకు గాను నేషనల్ అచీవ్మెంట్ అవార్డును జస్టిస్ చందు కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ పద్మజ జాతీయ ప్రధాన కార్యదర్శి మార్గం విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ హనుమ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నుముల సంపత్ గౌడ్, హైదరాబాద్ నగరపాలక సంస్థ చైర్మన్ మార్పాక సతీష్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు



# లాలిత్యం ఆసుపత్రిని ప్రారంభించిన మధుయాష్కీగౌడ్

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**వనస్థలిపురం సుష్మ చౌరస్తా ఇందిరానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లాలిత్యం ఆసుపత్రిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వారి ఆదరణ పొందగలరని, ఆ దిశగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు కృషి చేయాలని సూచించారు. గర్భిణీలకు, చిన్నపిల్లల వైద్యానికి ప్రత్యేకతగా ఏర్పాటుచేసిన లలిత్యం ఆస్పత్రి అన్ని విధాలుగా సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , వెంకటేశ్వర రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ వంశీ మోహన్, కొండోజు శ్రీనివాస్, మోరిశెట్టి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఒమేగా ఆసుపత్రి అధ్వర్యంలో.. బీడీఎల్ లో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

**పటాన్ చెరు,విశాలభారతి**పటాన్ చెరు మండలం భనూర్ గ్రామ పరిధిలోని బీడీఎల్ ఆసుపత్రిలో ఒమేగా ఆసుపత్రి అధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నెల 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బీడీఎల్ పరిశ్రమ మహిళా ఉద్యోగులు, బీడీఎల్ టౌన్ షిప్ మహిళలు, సిఐఎస్ఎఫ్ మహిళలకు వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఒమేగా ఆసుపత్రికి చెందిన ఆంకాలజీ, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు, టెక్నీషియన్లు వైద్య శిబిరంలో సేవలందించారు. సుమారు 300 మంది మహిళలు గైనిక్ సమస్యలు, పాప్ మేర్, మెమోగ్రఫీ, రాండం షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్. కిషన్, ఉమెన్స్ వేవ్స్ అధ్యక్షురాలు ఎల్.శోభారాణి, సీఎంఓ డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ పవన్, ఐఎన్టియుసి అధ్యక్షులు అహమదుల్లా, బి.వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, ఒమేగా ఆసుపత్రి డిజిఎం అనిల్ కుమార్, మహిళా ప్రతినిధి పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

**తొర్రూరు, విశాలభారతి:** తొర్రూర్ లో ఘనంగా బోనాల ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శివసత్తులు ఆటపాటలతో ధూప, దీప నైవేద్యాలతో ముత్యాలమ్మకి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి, పంటలు పశువులను చల్లగా చూడాలని అమ్మవారి దీవెన ప్రాంత ప్రజలకు చల్లగా చూడాలని మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. తొర్రూరు శాలివాహన సంఘం ఆధ్వర్యంలో బొడ్రాయికి తొలి బోనాన్ని సమర్పించి బోనాల ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ బోనాల ఏర్పాటుకు మున్సిపాలిటీ, పోలీస్ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విజయవంతమయ్యారు.



# అభినయ్ కు ఓటు వేసి గెలిపించాలి

- ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి
- పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి** యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఇతర పదవులకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న సూర్యాపేట 15 వ వార్డు కౌన్సిలర్ యువ నాయకులు ఎలిమినేటి అభినయ్ కు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన యువజన కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ కి వెన్నెముక వంటిదని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు గా ఎన్ డి తివారీ, సంజయ్ గాంధీ వంటి నాయకులు పనిచేశారని గుర్తు చేశారు. 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు యూత్ కాంగ్రెస్ సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. యూత్ కాంగ్రెస్ లో వంద సభ్యత్వాలు చేర్పించిన వారికి యాక్టివ్ మెంబర్ గా గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. పార్టీలో సభ్యత్వ నమోదు కోసం గ్రామాలలో విద్యావంతులు, మేధావులను కలవాలని, తటస్థంగా వుండేవారిని పార్టీ లో చేరేవిధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, బచ్చలకూరి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నెల్లుట్ల లింగస్వామి, గండూరి రమేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలగాలి

**వనపర్తి, విశాల భారతి::** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అంకిత భావంతో చదవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం చిట్యాల వద్ద ఉన్న పి.జి కళాశాలలో నిర్వహిస్తున్న జె.ఎన్.టి.యు అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను, మర్రికుంట లోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదులు, లైబ్రరీ, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులు, వసతి గృహ టెండర్ ఆగిపోవడానికి గల కారణాలను కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

**విద్యార్థులకు గణితం బోధించిన కలక్టర్:**

కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి...? ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా...? భోజనం ఎలా ఉంటుంది తదితర విషయాలను విద్యార్థుల వద్ద కూపి లాగారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బోర్డు పై లెక్క వేసి పరిష్కరించాల్సిందిగా కోరారు. ఒక అమ్మాయి సమస్యను పరిష్కరించడంతో కలెక్టర్ అభినందించారు. నోట్ పుస్తకాలు బహుకరించారు. అనంతరం కలెక్టర్ గణితంలో కొన్ని లెక్కలు సులువుగా ఎలా పరిష్కరించాలో బోధించారు. అనంతరం ఆహార సరకులు వాటి నాణ్యతను పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్ రాజు, జి.సి. డి. ఈ. ఒ శుభలక్ష్మి, కస్తూర్బా గాంధీ ఎస్. ఒ. లోహిత, బి.సి.సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, అధ్యాపకులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



# కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సైదాపూర్ విశాల భారతి** ప్రభుత్వ జూనియర్ కలశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె మొబైల్ హెల్త్ టీమ్ హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధుల గురించి వివరించారు. వాటికీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. పలు వ్యాధులకు సంబంధించిన మందులు ఇచ్చారు. వివిధ సమస్యలు ఉన్న పిల్లలను స్థానిక ఆసుపత్రికి, జిల్లా ఆసుపత్రికి రేపర్ చేయడము జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ శశిధర్ శర్మ తన సొంత డబ్బులతో కాలేజీ విద్యార్థులకు ఫ్రీ స్టడీ మెటీరియల్,విద్యార్థులకు ఐడి కార్డు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర కుమార్, జాతీయ సేవా ప్రోగ్రాం అధికారి పి.రాజశేఖర్, అధ్యాపకులు శశిధర్ శర్మ, మహేందర్ రావు, రాజు, రవి, భాస్కర్, వైద్య సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి** చివ్వెంల మండల పరిధిలోని మోదిన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డిలు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు మోదిన్ పురం నుండి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ పై భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువతకు, ఉన్నత చదువులు చదివిన వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించాలని గుర్తు చేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కన్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# దేశ సమగ్రతను కాపాడే బాధ్యత అందరిది

- మండల కేంద్రంలో ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**భీమదేవరపల్లి, విశాల భారతి** దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కళాశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 సందర్భంగా ప్రతీ భారతీయుడు తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగరవేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్ము లను స్మరించుకోవాలని కోరారు. దేశ కోసం ప్రాణాలను అర్పించిన సుభాష్ చంద్రబోస్, శివాజీ వంటి మహానీయులను మననం చేసుకునేందుకే ప్రధాని మోదీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టిన్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశంలోని యువశక్తికి ప్రపంచాన్ని శాసించే సత్తా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, దుర్గ సింగ్, మాచర్ల కుమార్, సారయ్య, ఉష కోయిల తదితరులు పాల్గొన్నారు.





# సతీష్ కుమార్ కృషితోనే నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసింది

**సైదాపూర్, విశాల భారతి:** హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ కృషితోనే సైదాపూర్ మండలంలోని మూడు నూతన గ్రామ పంచాయతీలకు గెజిట్ విడుదల అయిందని రామచంద్రాపూర్ తాజా మాజీ సర్పంచ్ రేగుల సుమలతఅశోక్ పేర్కొన్నారు. బుధవారం సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం తెలపడంతో పంచాయతీల ఏర్పాటుకు మార్గం సులభతరమైందన్నారు. హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ మండలంలోని కుర్మపల్లి, గొల్లగూడెం, గెర్రెపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు కోసం అసెంబ్లీలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆయన కృషి వల్లనే సైదాపూర్ మండలంలో నూతనంగా మూడు గ్రామపంచాయతీలు ఏర్పడడం పట్ల సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ హాస్పటల్ కి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలి

- సీజనల్ వ్యాధులు ప్రభలకుండ జాగ్రతలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, విశాలభారతి** ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే వారికి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి తదుపరి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని సందర్శించి డాక్టర్లతో సీజనల్ వ్యాధులపై , రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణపై ,ఫార్మసి స్టోర్, బ్లడ్ బ్యాంక్ కేంద్ర నిర్వహణపై, ఓ పి, ఐ పి సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విషజ్వరాలు ఎక్కవ మొత్తంలో నమోదు అవుతున్న సమయం కాబట్టి వైద్యులు అలాగే సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, ఏమైనా అవసరం ఉంటే అదనపు బెడ్లు ఏర్పాటు చేసుకోవాలని,హాస్పిటల్ కి వచ్చే వారికి నాణ్యమైన మెడిసిన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఏమైనా అవసరం ఉంటే వెంటనే తనకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో హాస్పిటల్ సూపరిటిడెంట్ డాక్టర్ శ్రీకాంత్, రెసిడెన్సీ మెడికల్ అధికారి డాక్టర్ జనార్ధన్,డాక్టర్ గిరిధర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ తరుణి, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్యాలయాల్లో లోపించిన పారిశుద్ధ్యం

**భీమదేవరపల్లి విశాల భారతి** పారిశుద్ధ్య నివారణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటి గురించి ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తమకు వర్తించనట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అవగాహన కల్పిస్తున్నా అధికారులు.. కార్యాలయాలను మాత్రం శుభ్రం చేసుకోవడం లేదు. ఇటీవల ఐదు రోజుల పాటు నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేయాలనే నిబంధన ఉన్న ఏమాత్రం పట్టించుకోలేదు. ఏకంగా ఓ కార్యాలయం భవనంపై చెట్లు మొలుస్తున్న పట్టించుకున్న వారే లేరు. అలాగే పలు కార్యాలయాల ఆవరణలో నిండా పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలోని ఆవరణ సమీపంలో ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు, నీటి నిల్వలతో దోమలకు ఆవాసంగా మారింది. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# అక్షరం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమీషన్ డైరెక్టర్

**సూర్యాపేట, విశాలభారతి** స్వశక్తితో విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన అక్షరం ఫౌండేషన్ సభ్యుల సేవలు అభిందనీయమని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమీషన్ డైరెక్టర్ పాల్వాయి రజనీ కుమారి అన్నారు. బుదవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక,అంగన్ వాడి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్దులకు అక్షరాభ్యాసం చేసే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువకులు తమ స్వశక్తితో సంపాదించుకున్న నిధులతో ప్రతి ఏటా ఒక గ్రామాన్ని ఎంచుకొని ఇలాంటి సేవలు చేయడం గొప్పదనం అన్నారు. పేద విద్యార్థుల సౌకర్యార్థం కోసం అందించే పలకలు,పుస్తకాలు, స్వతంత్య దినోత్సవం సందర్భంగా ముందస్తుగా విద్యార్దులకు బహుమతులు అందించిన ఫౌండేషన్ సభ్యులు తన సేవలను ఇలాగే కొనసాగించాలని అభిప్రాయ పడ్డారు. ఇటువంటి ఫౌండేషన్ కి తన వంతుగా సేవలు అందించదానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిర్వాహకులు కోరినప్పుడు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నవోదయ విద్యా సంస్థలు చైర్మన్ మారం లింగారెడ్డి,రత్నం లక్ష్మాజీ, పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు స్వప్న,అక్షరం పౌండేషన్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్,వైస్ చైర్మన్ చింత బిక్షం, ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# ప్లాట్లను పొందిన లబ్ధిదారులకు న్యాయం జరగాలి

- ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు చట్టపరంగా న్యాయం చేకూర్చాలి

**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి పట్టణం నాగవరం శివారులోని సర్వేనెంబర్ 248 లో 1993లో రియల్ ఎస్టేట్ వ్యాపారదారులు స్కీం పేరిట నెల వాయిదాల ప్రకారం 40 నెలలు స్కీమ్ కట్టించుకుని 1997లో ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇచ్చారని స్కీం లో ఉన్న సభ్యుడు యాదగిరి అన్నారు. కాలక్రమేనా జనాభా విస్తరించడం పట్టణ అభివృద్ధి చెందుతూ ఉండడంతో ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు నష్టం చేకూర్చేందుకు స్థల యజమాని కూతురు నాగమ్మ ఎత్తుకు పైయతులేస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లా లో జాయింట్ కలెక్టర్ దగ్గర కేసు పెండింగ్లో ఉన్న తరుణంలో వనపర్తి జిల్లాగా మారిన అనంతరం ఆర్డీవోను ఆశ్రయించి రికార్డులను తారుమారు చేసింది అని ఆరోపించారు. న్యాయబద్ధంగా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లు పొందిన లబ్ధిదారులను కాకుండా అధికారులు అక్రమలకు పాల్పడుతూ ఎవరికి పడితే వారికి సహకరిస్తూ పోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అధికారులు అక్రమదారులకు వత్తాసు పలకడం దానిపై ప్లాట్లు పొందిన లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించి ఆర్డీవో కార్యంలో జరిగిన అవకతవకలపై హైకోర్టు డిస్మిస్ చేసిందని పూర్తి హక్కులకు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నివేదిక ఇచ్చారన్నారు. నివేదిక ఆధారంగా ప్లాట్లు స్కీములో పొందిన లబ్ధిదారులు ప్లాట్లను హద్దులు గా మార్చుకొని బౌండరీ ఫినిషింగ్ చేయించాలన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీకి పూర్తి ఆధారాలను సమర్పించమని అన్నారు.

**కాయ కష్టం చేసి స్కీంలో పాల్గొని ప్లాట్లు దక్కించుకున్నారు:**

అర్హులైన వారందరికీ స్కీం పేరిట నెల వాయిదాలలో లాట్లను పొంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. స్కీం నిర్వహించిన నిర్వాహకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వాస్తవానికి 1997 లోనే వారికి అన్ని ఆధారాలతో ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు, దళారులు ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు ఇబ్బందులు కలగజేసేందుకు ప్రయత్నాలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులైన, దళారులైన అన్ని ఆధారాలు ఉన్న ప్లాట్ యజమానులను ఇబ్బందుల గురి చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో బాధితులు, స్కీం నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ లోకి కలుషిత నీరు

- ఆకుపచ్చ రంగులోకి మారిన నీరు

**బాల్కొండ,విశాలభారతి** ఎస్సారెస్పీ లోకి కలుషిత నీరు వచ్చి చేరుతుంది. రాష్ట్ర సరిహద్దుల్లోని మహారాష్ట్ర ప్రాంతంలో ఉన్న వివిధ పరిశ్రమల నుండి వ్యర్థాలను గోదావరిలోకి వదులుతున్నారు.దాంతో క్రమంగా నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో నీరు ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. మత్స్య సంపదకు హాని కలుగుతోందని పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు.ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ ద్వారా తాగునీటికి సరఫరా అవుతోంది. దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని దీనిపై చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.అలాగే సాగు నీటి అవసరాల కోసం నీటిని కాలువల ద్వారా విడుదల చేస్తున్నారు. కలుషిత నీరు పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను గోదావరిలోకి వదలకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

7

గురువారం,
15.08.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily




# సరిపోదా శనివారంతో ఈ మంత్ ఎండ్ అదిరిపోతుంది

## : ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్‌అడ్వెంచర్ ఇప్పటికే ప్రతి ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈరోజు సుదర్శన్ 35 MM థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. టీజర్ సినిమాలోని రెండు ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ ని పరిచయం చేయగా, ట్రైలర్ కాన్ఫ్లిక్ట్ ని ప్రజెంట్ చేసింది. సిఐ దయానంద్ చిన్న చిన్న కారణాలతో ఇతరులపై దాడి చేసే క్రూరమైన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుర్రాడైన సూర్య తన చుట్టూ ఉన్నవారికి అన్యాయం జరిగితే సహించలేడు. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఇంటెన్స్ వార్ ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ 2.0 లోడ్ అయ్యింది. గ్రిప్పింగ్ ట్రైలర్ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ మెయిన్ పార్ట్ ని రివిల్ చేస్తోంది. మొదటి నుండి చివరి వరకు ఆడియన్స్ ని కట్టిపడేసింది. నెరేటివ్ అదిరిపోయింది, పెర్ఫార్మెన్స్,టెక్నికల్ వాల్యూస్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి. నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో ఆదరగొట్టారు. అతని స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతం అనిపించింది. ఎస్‌జె సూర్య డైనమిక్ పాత్రలో కనిపించారు. ప్రియాంక మోహన్ నాని క్యారెక్టర్ ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. మురళి జి సినిమాటోగ్రఫీ అత్యద్భుతంగా ఉంది, జేక్స్ బిజోయ్ తన అద్భుతమైన స్కోర్‌తో నెరేటివ్ ని ఎలివేట్ చేశారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ షార్ప్ గా ఉంది. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి చాలా గ్రాండ్ గా సినిమాని నిర్మించారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి.ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాపై ఈ విజిల్‌వర్తీ 2ట్రైలర్ భారీ అంచనాలను పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. సుదర్శన్ థియేటర్ నాకు చాలా స్పెషల్. మీ అందరితో కలసి ఈ ట్రైలర్ చూడటం చాలా హ్యాపీగా వుంది. ఈ మంత్ ఎండ్ కి అదిరిపోతుంది. మీ అందరితో కలసి సినిమా ఇక్కడే చూస్తాను. మీ అందరికీ ప్రేమకి థాంక్. మీరు ఇలానే ప్రేమ చూపిస్తూ వుంటే వందశాతం కష్టపడి మీకు మంచి మంచి సినిమాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తునే వుంటాను. ఈ సినిమా నుంచి ఒక డైలాగ్ చెప్పాలంటే.. 'నాకు కోపం వచ్చింది, నాకు కోపం వచ్చిందటే వీళ్ళు నా మనుషులు, వాళ్ళ సమస్య నా సమస్య. వాళ్ళ సంతోషం నా సంతోషం'. అందుకే ఈ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి ఇక్కడికి వచ్చాను. ఇక సెలబ్రేట్ చేసుకుంటూనే ఉందాం. థాంక్ యూ సో మచ్. ఆగస్ట్ 29న సరిపోదా శనివారం. థియేటర్స్ లో సెలబ్రేట్ చేసుకుందాం' అన్నారు

# ధనుష్ 3 మూవీ రీరిలీజ్

హీరో ధనుష్, నటి శృతి హాసన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం '3'. ఈ సినిమా 2012లో మార్చి 3న మొట్టమొదటి సారిగా విడుదల అయింది. ఈ సినిమా ధనుష్ మాజీ భార్య, సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో వచ్చింది. ఆమె డైరెక్ట్ చేసిన తొలి చిత్రం ఇదే కావడం విశేషం. అయితే, ఈ సినిమా తమిళంలో మొదట విడుదలైనప్పటికీ.. అక్కడి ప్రేక్షకులను పెద్దగా అలరించలేక పోయింది. కానీ, 3 మూవీ తెలుగు వెర్షన్ కు మాత్రం ప్రేక్షకుల నుంచి చెప్పలేనంత ఆదరణ లభించిందని చెప్పొచ్చు. సినిమా తొలిసారి రిలీజ్ అయినప్పుడే కాకుండా.. రీరిలీజ్‌కు కూడా అత్యధిక థియేటర్లలో హౌస్ ఫుల్ ఐన సినిమాగా 3 రికార్డ్ క్రియేట్ చేసింది. యూత్ ఫుల్ రొమాంటిక్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమాకు ఇపప్టికీ ఫ్యాన్స్ ఉన్నారు అంటే.. 3 మూవీకి ఎంత క్రేజ్ ఉందో అర్థమవుతుంది. 3 అనేది సినిమా మాత్రమే కాదు. అదొక ఎమోషన్ అని చెప్పకునే వీరాభిమానులు కూడా ఉన్నారు. ఈ సినిమాలోని కథకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. పాటలకు అంతకు మించిన ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉందని చెప్పాలి. అయితే, 3 సినిమా మరోసారి రీరిలీజ్‌కు సిద్ధమైంది. ఈ సారి మాత్రం ఒకటి రెండు ప్రాంతాల్లోనే కాదు. ఏకంగా పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. వచ్చే నెల 14న దేశవ్యాప్తంగా ఉన్న పలు థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయనున్నారు.



# తంగలాన్ మిమ్మల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది - హీరో చియాన్ విక్రమ్




వెర్సటైల్ నటనకు చిరునామా చియాన్ విక్రమ్. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి చిత్రాలెన్నో నటుడిగా, స్టార్ హీరోగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే చియాన్ విక్రమ్ "తంగలాన్" తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. "తంగలాన్" సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంలోని హైలైట్స్ ను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు చియాన్ విక్రమ్. నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ, రా కంటెంట్ తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్ లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది. పాటలు, ఫైట్స్, ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ ఇలా పా.రంజిత్ డిజైన్ చేయలేదు. తంగలాన్ లో ఒక లైఫ్ ఉంటుంది. తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. కొన్నిసార్లు ఒక సీన్ ఒకే షాట్ లో చేశాము. లైవ్ సౌండింగ్ లో చేసేవాళ్లం. ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్సీపిరియన్స్. ఎందుకంటే ఇప్పటిదాకా నేను లైవ్ సౌండింగ్ లో సినిమా చేయలేదు. నా ప్రతి సినిమాలో కొంత గొంతు మార్చి మాట్లాడుతుంటా. ఈ సినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పాను. రోజంతా రెస్ట్ లేకుండా పనిచేసేవాళ్లం. ఆ ప్రాంతం వాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్ చేశారో..మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశాం. నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం..మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్ లో కమర్షియల్ మూవీస్ తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్ గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెషాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది. ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థ్యాంక్స్. ఇది మా కాంబినేషన్ లో ఫస్ట్ మూవీ . తంగలాన్ లో రెండు క్యారెక్టర్స్ చేశాను. క్యారెక్టర్స్ లో సహజంగా కనిపించేందుకు శారీరకంగా చాలా శ్రద్ధ తీసుకున్నాను. ఆహారం దొరకని పరిస్థితిలో ఉన్న క్యారెక్టర్ లో కనిపించాలంటే నేను హీరో బాడీతో ఉంటే ఎవరికీ నచ్చదు. తెలుగు సినిమాలకు తమిళనాట ఆదరణ లేదు అనడం సరికాదు. అక్కడ తమిళ స్ట్రెట్ సినిమాల కంటే ఎక్కువ కలెక్ట్ చేసిన పరభాషా చిత్రాలున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్, కాంతారను తమిళ ఆడియెన్స్ బాగా ఆదరించారు.




# ఆయ్ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను

## .. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో నిఖిల్

నార్నే నితిన్, నయన్ సారికలు హీరో హీరోయిన్లు GA2 పిక్చర్స్ బ్యానర్‌లో అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడు నిర్మాతలుగా వస్తోన్న చిత్రం 'ఆయ్'. ఈ సినిమాకు అంజి కే మణిపుత్ర దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నిఖిల్, హీరోయిన్ శ్రీలీల ముఖ్య అతిథులుగా విచ్చేసి బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. 'ఆయ్ సినిమాను ఆగస్ట్ 15న సాయంత్రం రిలీజ్ చేయబోతోన్నాం. మా ఈవెంట్‌కు వచ్చిన నిఖిల్, శ్రీలీల గారికి థాంక్స్. కొడితే పది మంది కింద పడే కథ కాదు కదా? అని అడిగాను. ఏ ఫ్యామిలీ నుంచి వచ్చినా ఎవరి కష్టం వారు పడాలి అని ఎన్టీఆర్ గారు అన్నారట. అలా నితిన్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. నయన్ సారికి ఈ చిత్రంలో చాలా బాగా నటించింది. వినోద్ గారు చాలా ఏళ్ల తరువాత మంచి కారెక్టర్ చేశారు. కసిరాజు, అంకిత్ ఇద్దరూ అద్భుతంగా నటించారు. వీళ్లలో ఇంత మంచి నటులున్నారా? అని అనుకుంటారు. అంజితో నాకు బన్నీ వాస్ కథ చెప్పించాడు. కథ బాగానే చెప్పాడు.. కానీ ఎలా తీస్తాడో అని అనుకున్నా. నాది గ్యారెంటీ అని బన్నీ వాస్ అన్నాడు. కానీ పది కోట్ల గ్యారెంటీ ఎవరు ఇస్తారు. అంజి చాలా అద్భుతంగా తీశాడు. నేను ఈ సినిమాను చూశాను. ఫుల్లుగా ఎంజాయ్ చేసి ఓ ఎమోషన్‌తో బయటకు వస్తారు' అని అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ.. 'స్వయంభు షూటింగ్ వల్ల బయటకు రాలేకపోతోన్నాను. సోషల్ మీడియాలో ఆయ్ సందడి ఎక్కువగా కనిపిస్తోంది. రోడ్డు మీదే ఫుడ్ తింటూ నితిన్ గారు ప్రమోట్ చేశారు. ఓ మంచి సినిమా, యంగ్ టీం ముందుకు వచ్చినప్పుడు సపోర్ట్ చేయాలని ఇక్కడకు వచ్చాను. జాతి రత్నాలు, మ్యాడ్, బేబీ మేకర్లు ఇక్కడకు వచ్చారు. చిన్న చిత్రం కూడా వంద కోట్లు కొల్లగొట్టొచ్చని నిరూపించారు. ఆయ్ కూడా ఆ కోవలోనే బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. మ్యాడ్ తరువాత నితిన్‌కు మళ్లీ మంచి చిత్రం పడింది. కసిరాజు, అంకిత్, సారికల మ్యాజిక్ చూడాలని కోరుకుంటున్నాను. ఆగస్ట్ 15న చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ.. 'నితిన్ గారి మ్యాడ్ చిత్రం నాకు చాలా ఇష్టం. ఆయ్ చిత్రంలో హ్యూమర్ చాలా ఉందని అర్థం అవుతోంది. నాకు ఇలాంటి చిత్రాలే చాలా ఇష్టం. అందుకే అనుదీప్ గారెతో నెక్స్ సినిమా ఎప్పుడు అని అడుగుతుంటాను. గోదావరి ప్రాంతం, ఆ యాస అంటే నాకు చాలా ఇష్టం. ఆగస్ట్ 15న అందరూ అన్ని చిత్రాలను చూడండి' అని అన్నారు.



# దర్శకుల సంఘానికి సుకుమార్ 5 లక్షల విరాళం



సుప్రసిద్ధ తెలుగు సినిమా దర్శకులు బి. సుకుమార్ తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం సభ్యులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు 5 లక్షల రూపాయలు విరాళంగా అందించారని ఆ సంఘ అధ్యక్షులు బి.వీర శంకర్, కార్యదర్శి సి.హెచ్.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘానికి ఎప్పుడు అవసరమైనా తాను అందుబాటులో ఉంటానని ఈ ఏడాది గ్రూప్ ఇన్సూరెన్స్ పథకానికి తానిప్పుడు ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందిస్తున్నానని ఆయన చెప్పడం తమకెంతో ఆనందాన్ని కలిగించింది అని ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మోర్ గ్లామర్ గా ప్రగ్యా

ముంబై బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ కెరీర్ జర్నీ, లేటెస్ట్ ప్రయత్నాల గురించి తెలిసిందే. మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి ఈ ప్రయాణం అలా సాగుతూనే ఉంది. అందం ప్రతిభ ఉన్నా లక్ మాత్రం కలిసి రావడం లేదు. ఇటీవల బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోలు అవకాశాలు కల్పించినా తనకు మాత్రం గుర్తింపు లేకుండా పోయింది. అయినా ఈ బ్యూటీ ఎంతమాత్రం నిరాశ చెందక నటిగా తన పోరాటాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటికీ నెటిజనుల్లో రకరకాల కారణాలతో నిరంతరం చర్చల్లోకొస్తోంది. ముఖ్యంగా ప్రగ్య సోషల్ మీడియా పోస్టులు వేగంగా వైరల్ అవుతున్నాయి. బోల్డ్ బ్యూటీ అన్ లిమిటెడ్ బోల్డ్ ఫోటో ట్రీట్ కి భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. తాజాగా ఈ ముంబై బ్యూటీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వేగంగా దూసుకెళుతోంది. బ్రౌన్ కలర్ థై హై స్లిట్ ఫ్రాకులో ప్రగ్య టూమచ్ హా*గా కనిపిస్తోంది. హాఫ్ షోల్డర్ డిజైన్ గ్లామ్ కంటెంట్ ని పీక్స్ కి చేర్చింది. ప్రగ్య రకరకాల భంగిమలతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వేగంగా వైరల్ అయిపోతున్నాయి. లైక్ లు క్లిక్ లు హోరెత్తుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్ ఆగస్ట్ 15న విడుదల కానున్న `ఖేల్ ఖేల్ మే` చిత్రంతో మరోసారి లక్ చెక్ చేసుకుంటోంది. ఈ సినిమా విజయం తనకు చాలా కీలకం. ఈ సినిమాకి కథను అందించిన ముదస్సర్ అజీజ్ నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్, వాణి కపూర్, తాప్సీ పన్ను, ఫర్దీన్ ఖాన్ తదితరులు ఇందులో నటించారు. ఇది వైట్ వరల్డ్ ప్రొడక్షన్స్, వాకావో ఫిల్మ్స్, టి-సిరీస్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో తెరకెక్కింది. తనిష్క్ బాగ్చీ, రోచక్ కోహ్లి సహా పలువురు సంగీత దర్శకులు సౌండ్‌ట్రాక్ కోసం పని చేసారు. ప్రగ్య మరోవైపు ఎన్బీకే 109 - టైసన్ నాయుడు అనే రెండు తెలుగు చిత్రాలలో పని చేస్తోంది.



# పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో 'డియర్ ఉమ'

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, నిర్మాతగా ఒకే సారి ఒక సినిమాకు పని చేయడం అంటే మామూలు విషయం కాదు. అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి ప్రస్తుతం ఇండస్ట్రీలో తన సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నారు. నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా 'డియర్ ఉమ' చిత్రంతో సుమయా రెడ్డి టాలీవుడ్‌కు పరిచయం కానుంది. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేసింది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామని అందరికీ అర్థమైంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు. తాజాగా సుమయా రెడ్డి ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఇలా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సినిమా టీం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నామని ప్రకటించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.